



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 173 | కర్నూలు | ఆదివారం జులై 20 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# పారిశుధ్య కార్మికులే నిజమైన సమాజ సేవకులు

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంస






తిరుపతి, జులై 19(శ్రీచక్ర):స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు మాట్లాడుతూ...యువతే దేశానికి సంపద, అందులోనూ తెలుగువాళ్లే ప్రపంచవ్యాప్తంగా మేధో సంపన్నులుగా ఉన్నారు.ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగు యువతలో ఉంది. స్ఫూర్తిదాయకంగా ఉండాలి.కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా.తూకివాకంలో సమీకృత వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని పరిశీలించాను.రాష్ట్రం అంతా పరిశుభ్రంగా ఉండాలనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మూడో శనివారం నిర్వహిస్తున్నాం.విద్యార్థులు తమ పాఠశాలలను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.దేవాలయాన్ని శుభ్రంగా ఉంచుకున్నట్టే ఇల్లూ,పరిసరాలు స్వచ్ఛంగా ఉంచాలి.చెట్లు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేసుకోవాలి.ఎక్కడ చెత్త కనిపించినా దాన్ని తీసుకువెళ్లి చెత్తబుట్టలో వేయగలిగితే పరిసరాలు శుభ్రంగా ఉంటాయి.జపాన్‌లో ఎక్కడా రోడ్లపై చెత్తవేయరు. మనం కూడా వారిని ఈ విషయంలో అనుసరించాలి.స్వచ్ఛసర్వేక్షన్ లో 5 అవార్డులు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం.తిరుపతి ,గుంటూరు, రాజమండ్రి,విశాఖకు, విజయవాడ నగరాలకు అవార్డులు వచ్చాయి.మన నగరాల స్వచ్ఛత కోసం పనిచేసిన పారిశుధ్య కార్మికులు,అధికారులను, ప్రజలను అభినందిస్తున్నానన్నారు.స్వచ్ఛమైన పరిసరాల కోసం పాటు పడే పారిశుధ్య కార్మికులే నిజమైన సమాజ సేవకులు అని ప్రశాంశించారు.ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి.పళ్లుతోముకునే బ్రష్ నుంచి తినేప్లేట్లు,టీకప్పులు,కవర్లు చాలా ప్రమాదకరం.వాతావరణం కలుషితమై మనకు క్యాన్సర్లు రావటానికి కారణం ఈ ప్లాస్టిక్ మాత్రమే.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ త్వరగా భూమిలో కలవకుండా కలుషితం అవుతుంది.మొక్కలు,ఆహారం అంతా విషంగా తయారవుతోంది.ప్లాస్టిక్ ను కాలిస్తే విషవాయువులు వెలువడి శ్వాస సంబంధమైన వ్యాధులు వస్తున్నాయి.ప్లాస్టిక్ వద్దు అనే నినాదాన్ని రాష్ట్రమంతా చేయాలి.120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్, కప్పులు,ప్లేట్లు అన్నిటినీ నిషేధిదాం అన్నారు.ఆగస్టు 15కు రాష్ట్ర సచివాలయంలో అసలు ప్లాస్టిక్ లేకుండా చేస్తామన్నారు.అక్టోబరు 2 తేదీనాటికి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తాం.అలాగే రాష్ట్రవ్యాప్తంగా దీన్ని దశలవారీగా విస్తరించి ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేద్దాం.ప్రభుత్వంతో పాటు ప్రజలు ఈ మహాయజ్ఞంలో భాగంకావాలి అన్నారు.తిరుపతి లాంటి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలి.స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే స్వచ్ఛాంధ్రను సాధించాలి.సర్క్యులర్ ఎకానమీ దిశగా మనం ప్రయత్నాలు ప్రారంభించాలి.ఇంటి నుంచే ఈ ప్రక్రియను చేపట్టేలా ప్రజలు ముందుకు రావాలి.తడిచెత్త నుంచి కంపోస్టు తయారు చేసుకుని ఇంటిలోనూ వాడుకునేందుకు అవకాశం ఉంది.తూకివాకంలో 300 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ కోసం ఓ పారిశ్రామిక పార్కు తయారు చేశాం.వినియోగించిన నీటిని సాగునీటి కోసం పంపిణీ చేస్తున్నాం అన్నారు.సింగపూర్ లాంటి దేశాల్లో నీటి పునర్వినియోగం జరుగుతోంది.వివిధ తడి వ్యర్థాల ద్వారా బయో గ్యాస్,కంపోస్టు,పొడిచెత్తతో ప్లాస్టిక్ గ్రాన్యుల్స్ తయారు చేసేందుకు అవకాశం ఉంది.తిరుపతి భారత దేశానికే ఆదర్శం కావాలి.పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో రీసైకిల్డ్ ప్లాస్టిక్ తో తయారు చేస్తున్నారు.బాధ్యత కలిగిన పౌరులుగా రహదారులపై చెత్తవేయొద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.రోడ్లూ మన సొంతమేనని అంతా భావించాలి. అప్పుడే అవిశుభ్రంగా ఉంటాయి.123 మున్సిపాలిటీల నుంచి 9 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి.తడి చెత్త 5500 టన్నులు, పొడి చెత్త 3500 మెట్రిక్ టన్నులు వస్తోంది.గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి వెళ్లింది.అక్టోబరు 2 తేదీనాటికి గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను కూడా తొలగిస్తాం,ఇటీవల వచ్చిన 20 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూడా డిసెంబరు నాటికి తొలగించి రోడ్లపై చెత్త లేకుండా చూస్తాం అన్నారు.

# ప్రజలు నుండి అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి





తిరుపతి,జులై 19(శ్రీచక్ర):తిరుపతి విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి ప్రజలతో మమేకమయ్యారు.ఆయనను ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ముఖ్యమంత్రి ఓపికగా ప్రతి ఒక్కరినీ శ్రద్ధగా విని, వారి సమస్యలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు సమాచారం.ఈ సందర్భంగా ప్రజలు ముఖ్యమంత్రి తో మాట్లాడుతూ తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం రావడాన్ని సంతోషంగా భావించారు.విమానాశ్రయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి ప్రజల మధ్యకు వెళ్లి వారి మనోగతాలు తెలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇది ప్రజలతో ప్రభుత్వ తీరును మమేకం చేసే ఒక మంచి ఉదాహరణగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ**
**ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్**
**రానున్న మూడేళ్లలో ఏపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం**
**అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం**
**రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు**
**ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్**




గుంటూరు,జులై18(శ్రీచక్ర) : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ- హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు.

# ఎట్టకేలకు అరెస్ట్..




విజయవాడ, జులై 19: ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై కాసేపట్లో నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ-4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా ఖీఈఋఒ నివేదికలు పొందిపరిచినట్టు సమాచారం. రూ.62 కోట్లు సీజ్ చేసినట్టు సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు తెలుస్తోంది.

# 2047 వరకు మోడీ అవసరం ఉంది: నిశికాంత్ దూబే

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాలలో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు.75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.






వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన భారత్- పాకిస్థాన్ యుద్ధంలో ఐదు విమానాలను కూల్చేశారని ట్రంప్ వ్యాఖ్యానించారు. వైట్‌హౌస్‌లో రిపబ్లికన్ సెనేటర్లకు ఇచ్చిన విందులో ట్రంప్ మాట్లాడుతూ.. భారత్-పాక్ ఉద్రిక్తతల్లో ఐదు విమానాలను గాలిలోనే కూల్చేశారని చెప్పారు. తన అంచనా ప్రకారం ఐదు జెట్ విమానాలను కూల్చేశారని అనుకుంటున్నానని చెప్పారు. అయితే ఏ వైపు ఈ నష్టం జరిగిందనేది ఆయన స్పష్టం చేయలేదు. ఇరుగుపొరుగున ఉన్న రెండు శక్తివంతమైన అణ్వస్త్ర దేశాలు యుద్ధానికి దిగడంతో ఉద్రిక్తతలను తొలగించేందుకు తాము కలుగజేసుకుని పరిష్కరించామన్నారు. 'వాణిజ్యాన్ని చూపించి యుద్ధాన్ని ఆపేశాను. మేము చాలా యుద్ధాలను ఆపాం. అయితే ఇది చాలా సీరియస్. ఇండియా-పాక్ యుద్ధంలో విమానాలు కూల్చివేసుకున్నారు. ఐదు జెట్ల వరకూ కూల్చేశారని అనుకుంటున్నా. రెండూ అణ్వస్త్రదేశాలు ఒకరితో ఇంకొకరు తలబడుతున్నారు. మీరు ఆయుధాలు ప్రయోగించుకుంటుంటే మీతో వాణిజ్య ఒప్పందం చేసుకునేది లేదని నేను చెప్పా. మేము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే తీవ్రమైన చాలా యుద్ధాలను ఆపాం. ఇందుకు నేను గర్వపడుతున్నా' అని ట్రంప్ అన్నారు.కాగా, భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్టు ట్రంప్ ఇటీవల పలుమార్లు ప్రకటించుకున్నారు. అయితే ఈ వాదనను భారత్ తోసిపుచ్చింది. మే 10న భారత్-పాక్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ మధ్య సంభాషణలు జరిగిన అనంతరం కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు తెలిపింది.

# రానున్న 2 రోజులు పిడుగులతో కూడిన భారీ వర్షాలు..

## ఏపీకి విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరిక!

అమరావతి: నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న రోజులూ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

# సంపాదకీయం

## ఆఫీస్ లో రొమాన్స్ కల్చర్

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్?లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది. ప్రస్తుతం మార్కెట్?లో రొమాంటిక్? రిలేషన్?షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్?లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్? జి కిడ్స్ ఈ రిలేషన్? షిప్స్? ట్రెండ్స్?ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్?కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుం టారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్? షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు.

# అన్నదాతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ,





ఎమ్మిగనూరు జులై, 19 (శ్రీ చక్ర):-గోనెగండ్ల మండలంలోని ఎమ్మిగనూరు నియోజవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు గోనెగండ్ల మండలం కన్వీనర్ వేముగోడు కె వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల కేంద్రంలో బాషా ఫంక్షన్ హాల్ లో మండల విస్తృత సాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.బాబు షూరిటీ-మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని భారీ కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఇన్చార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక మోసపూరిత హామీలు ఇచ్చారని తెలిపారు. కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదన్నారు. దీంతో ఆయనను నమ్మి ఓట్లేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తొలి నుంచి చంద్రబాబు చెప్పింది చెయ్యడని అయితే ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో మోసకారి తనం చంద్రబాబు దిట్ట అని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ ప్రజలకు తెలిసేలా ఇంటింటికి వెళ్లి ప్రజలకు అర్థం అయ్యేలా తెలపాలని సూచించారు.అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైఎస్సార్సీపీ ర్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం ఇదేనని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్తకు అవగాహన కల్పించాలని సూచించారు. వైసీపీ కార్యకర్తలు ప్రత?ళి6:03 ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపిని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి,కాశి విశ్వనాథ రెడ్డి,జిల్లా నాయకులు టి.నాగేష్ నాయుడు, టి కె బందే నవాజ్,బి.దొర బాబు నాయుడు, నియోజవర్గ స్థాయి నాయకులు టీ మురళి నాయుడు,కో ఆప్షన్ నెంబర్ రాఫుఫ్,కైరవాడి మోహన్ రెడ్డి, అగ్రహారం రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పేట అల్లా ప్రకాష్,చికెన్ రాజా,సర్పంచులు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవవేడుకలు





ఎమ్మిగనూరు, జూలై,19(శ్రీచక్ర ):-పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్మీడియం హై స్కూల్లో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సీఈఓఅనీల్ కుమార్ ఆదేశాల మేరకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు చెస్ పోటీలను నిర్వహించి ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 20న జరుపుకుంటారని చెప్పారు. చదరంగం ఆడటం వలన ఏకాగ్రత, చురకైన మెదడు, అద్భుతమైన వ్యూహాలు అంకితభావం , ఎత్తుకు పై ఎత్తు వేయడం తెలిసి ఉండాలన్నారు. చెస్ ఆటలోని మెలకువలను గురించి తెలియజేయడం జరిగింది. అలాగే భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్న పిల్లతో రైన్ దినోత్సవాన్ని జరుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ, అవగాహన సదస్సు




వరదయ్యపాలెం, జూలై 19(శ్రీచక్ర):వరదయ్యపాలెంమండలం, బత్తల వల్లం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా ర్యాలీ మరియు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ర్యాలీలో స్థానిక ఎంపీడీఓ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యుసఫ్ ఖాన్,హెచ్ ఎం జయసుధ, పీడీ కుమార్,విద్యార్థులు,స్థానిక ప్రజలు,పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.స్వచ్ఛత పై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు, ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సూచించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో శుభ్రత పట్ల అవగాహన పెంచేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు








స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన జిల్లా కూటమి నేతలు,అధికారులు.


## సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోనేటి అదిమూలంటీ పీ కోట రోడ్డు కోసం సీఎం కు ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి



సత్యవేడు,జూలై19(శ్రీచక్ర):తిరుపతి పర్యటన లో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగలాపురం మండలం లో దుస్థితిలో ఉన్న టీ పీ కోట రోడ్డు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విజ్ఞప్తి చేశారు.ఇందుకు స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఇంచార్జి మంత్రి సత్యప్రసాద్ లకు సూచించారు.

## టీడీపీ నాయుకులు నల్లపరెడ్డి వినోద్ రెడ్డిని కలిసిన వాకాడు ఏఎమ్ సి చైర్ పర్సన్ మర్రి.ప్రమీల..,

కోట జూలై 19 (శ్రీ చక్ర) : వాకాడు అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ మర్రి. ప్రమీల,కోట బిట్ - 1 ఎంపీటీసీ సభ్యులు దారా .సురేష్ శనివారం నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలవమాల వేసి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నల్లప రెడ్డి వినోద్ గారెడ్డి నూతనంగా వాకాడు ఏఎంసి చైర్ పర్సన్ గా పదవి చేపట్టిన మర్రి ప్రమీల కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయుకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్లాస్టిక్ నుండి మన భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం

**రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది**
**జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే**
**ప్లాస్టిక్ వల్ల మానవాళికి ముప్పు×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**










కర్నూలు, జూలై 19 (శ్రీచక్ర): ప్లాస్టిక్ నుండి భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే గారు తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో అంపయ్య సర్కిల్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే గారు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ రోజు "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్ర ప్రదేశ్ అని ఆ దిశగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ, అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.. ప్లాస్టిక్ వినియోగం ద్వారా వాతావరణం కలుషితం అవుతోందని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించడానికి మనమంతా అడుగులు వేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. మనం వాడి పడేసిన ప్లాస్టిక్ మన అందరికన్నా చాలా ఎక్కువ కాలం ఈ భూమిలో బ్రతుకుతుందని, అది అంత సులభంగా మట్టిలో కలిసిపోదని, దీని వలన మనకు ఆహారాన్ని ఈ భూమి పాడైపోతుందని, వాతావరణం పాడైపోతుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.. ప్లాస్టిక్ వ్యర్థాలు భూములో ఎక్కువగా ఉండటం వల్ల చెట్ల పెరుగుదల కూడా బాగా ప్రభావితం అవుతుందన్నారు. అలాగే భూమి యొక్క సారం కూడా తగ్గిపోతుందని, పంటలు కూడా సరిగ్గా పండని రోజులు కూడా రావచ్చునన్నారు. పర్యావరణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ అవటం వలన మైక్రో ప్లాస్టిక్ రూపంలో ప్రాణుల్లోకి చేరే పరిస్థితి ఉందన్నారు..ప్లాస్టిక్ సముద్రంలోకి వెళ్ళినప్పుడు మెరైన్ లైఫ్ అంతా కూడా ప్రభావితం అవుతుందన్నారు. జీవ పరిణామంలో భాగంగా ఈ మైక్రో ప్లాస్టిక్ అనతి కాలంలోనే మన శరీరంలో కూడా చేరి, అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటామన్నారు.50 సంవత్సరాల క్రితం క్యాన్సర్ అనే వ్యాధి మనం ఎప్పుడు వినలేదని, గతంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుతం కాన్సర్ హాస్పిటల్ లు వెలిశాయని, మన చుట్టూ ఇంతమంది క్యాన్సర్ బారిన పడిన వ్యక్తులు లేక కుటుంబాలు ఉన్నాయన్నారు. వాతావరణంలో మార్పులు, కలుషితమైన ఆహారం తీసుకోవడం ఇందుకు కారణం అన్నారు.. ఈ కాలుష్యాన్ని మనమే చేస్తూ మనం దాన్ని ఇంకా ఇంకా ఎక్కువ చేసే పరిస్థితి కనిపిస్తోందన్నారు. మన తాతలు, పెద్దలు పర్యావరణాన్ని కాపాడి, మంచి గాలిని, మంచి నీటిని మనకు ఇచ్చినప్పుడు మనమందరం కూడా అదే బాధ్యతను తీసుకుని మన భావితరాలకు కూడా అలాంటి సదుపాయాన్ని, అలాంటి జీవన ప్రమాణాలను ఇవ్వడం మన బాధ్యతగా తీసుకోవాలన్నారు.. ఈ భూమిని కాపాడుకుందాం, పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ నిషేధిద్దామన్నారు...ప్లాస్టిక్ ను రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్ తో పాటు రెఫ్యూజ్ (తిరస్కరించే) పరిస్థితి రావాలన్నారు..ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారు చేసిన వారిని ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు.. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి .రంజిత్ బాషా మాట్లాడుతూ జనవరి నుండి దాదాపుగా 7 నెలలుగా ప్రతి మూడవ శనివారం ను స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పేరిట వివిధ రకాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మన జిల్లా ప్రతిసారి టాప్ టెన్ లో ఉంటోందన్నారు.ఈ నెలలో "ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం" అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. జూన్ నెలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నామని, అపుడు కూడా ఇదే థీమ్ తీసుకోవడం జరిగిందన్నారు.. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నారు అంటే ప్లాస్టిక్ వల్ల మానవాళికి ముప్పు ఉందని అర్థం చేసుకోవాలన్నారు. ఖాళీ చేతులతో మార్కెట్ కి వెళ్లి ఒక ప్లాస్టిక్ కవర్ లో కూరగాయలు, మాంసం, తదితర వస్తువులను తెచ్చి, వాటిని బయట పడవేయడం వల్ల ప్లాస్టిక్ భూమి, సముద్రం లోకి చేరి కాలుష్యం జరుగుతోందన్నారు..ప్లాస్టిక్ 300 సంవత్సరాల పాటు అలాగే ఉంటుందని, భూమిలో పొరలు పొరలుగా నిక్షిప్తం కావడం వల్ల వర్షపు నీరు భూమి లో ఇంకిపోకుండా భూగర్భ జలాల పెంపుకు తీవ్ర అవరోధంగా పరిణమించిందన్నారు. అలాగే సముద్రంలో పడవేయడం వల్ల అక్కడ ఉన్న జీవరాశులు ప్లాస్టిక్ ను తింటున్నాయని, చేపల్లాంటి సీఫుడ్స్ ను మనం తినడం వల్ల కాన్సర్ లాంటి రోగాల బారిన పడడం జరుగుతోందన్నారు.. మన ఆరోగ్యానికి, పర్యావరణానికి ఖచ్చితంగా సమస్య ఉంది కాబట్టి మనమందరం మేలుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా పూర్తిగా నిషేధించాలన్నారు...మన ముందు వారు మనకు ఏ విధంగా అయితే మంచి పర్యావరణాన్ని అందించారో, అదే విధంగా మన భవిష్యత్ తరాలకు కూడా పర్యావరణ హిత వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.. రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్ కాన్సెప్ట్ తో మనందరం ముందుకు వెళ్లాలన్నారు..ప్లాస్టిక్ ని తగ్గించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈరోజు నుంచి ప్రభుత్వ కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ అన్నిటిని నిషేధించాలన్నారు. వాటిని మనం ఎక్కడా వాడకూడదన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు , ఎన్జీవో కు అందరూ ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా తీసుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ , జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు..అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు.. జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు.. సమావేశంలో డీపీఓ భాస్కర్, కోడుమూరు తహసిల్దార్ నాగరాజు, ఎంపిడిఓ రాముడు తదితరులు పాల్గొన్నారు..

## సమాజం కోసం సమయమిద్దాం

**పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా భావించాలి**
**ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి**
**భావి జీవిత ఆరోగ్యం కోసం చిన్నారులే ఆదర్శంగా నిలవాలి**
**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**




కల్లూరు, జూలై 19 (శ్రీచక్ర): నగర పౌరుడిగా సమాజ శ్రేయస్సు, భావి తరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 21వ వార్డులోని భాష్యం స్కూల్లో విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణ' అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండే సమాజం కోసం కృషి చేస్తేనే భవిష్యత్తు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా భావించాలని, మానవాళి మనుగడకు, మూగజీవాల ప్రాణులకు ముప్పు కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో చిన్నారులు ఆదర్శంగా నిలవాలని, పర్యావరణానికి అనర్థాలను తెచ్చే అంశాలను ఇంటా, బయట చైతన్యపరచాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య తనిఖీదారుడు హుస్సేన్, తదితరులు, పాల్గొన్నారు.

## ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి: నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం

కర్నూలు, జూలై 19 (శ్రీచక్ర): నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికా రులను ఆదేశించారు. ప్రతి పార్కులో పచ్చ దనం పెంపొందిం చాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయ లక్ష్మి, డిఈఈ గంగా ధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, జూలై 19 (శ్రీచక్ర): కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కలిసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపాలక కార్యాలయంలో 'ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన' ఒ 'ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత' కేంద్రాలను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ పరిశీలించి, ఉద్యోగులచే కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేల కాలుష్యంలో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికే కాకుండా మూగజీవాల ప్రాణాలకు సైతం ఎన్నో అనర్థాలను తెచ్చి పెడుతుందని, ఇవి పర్యావరణానికి పెను ఎంతో ముప్పని పేర్కొన్నారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగానికి ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి జూట్ బ్యాగులను వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ,డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు,జునైద్, కార్పొరేటర్ పరమేష్, తదితరులు, పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లాలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం చేపట్టిన పోలీసులు - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, జూలై 19 (శ్రీచక్ర): మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ లు, పోలీసు హెడ్ క్వార్టర్స్ , సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్థాయి అధికారులు , సిఐలు, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

**రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శంకుస్థాపన**



కల్లూరు, జూలై 19 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం 19, 20, 21వ వార్డుల్లో రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎన్క్యాప్ నిధులతో 19వ వార్డులో రూ.10 లక్షలతో మారుతి నగర్ పార్కు అభివృద్ధికి, 20వ వార్డులో రూ.35 లక్షలతో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు ఇరువైపులా బండ్‌పై రహదారి నిర్మాణం, 21వ వార్డులో రూ.15 లక్షలతో కిసాన్ నగర్ పార్కులో పచ్చదనం పెంపు పనులకు, సాధారణ నిధులతో 21వ వార్డులో రూ.49.90 లక్షలతో నంద్యాల రోడ్డు నుండి దిన్నేదేవరపాడు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, 20, 21వ వార్డుల్లో శ్రీలక్ష్మి నగర్ నందు రూ.32 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు నరేష్, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మంత్రాలయంగా తీర్చిదిద్దుకుందాం




మంత్రాలయం , జూలై 19,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంను ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకుందామని తహశీల్దార్ రమాదేవి , ఎంపిడిఓ నూర్జ్ హాన్ , పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లో స్వర్ణాంధ్ర స్వఛ్ఛాంధ్ర కార్యక్రమం భాగంగా ముందుగా పంచాయతీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా రాఘవేంద్రసర్కిల్ అధికారులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందిచి పుడమితల్లిని రక్షించుకుందామన్నారు. ప్రతి ఒకరు ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ వద్దు గుడ్డ సంచులు ముద్దు అన్నారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం పై గ్రామస్తులు , ప్రజలు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఖాజ మొహీనీద్దిన్ , సచివాలయం అధికారులు , పంచాయతీ సిబ్బంది , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# హాసన్ బాధలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన






రామచంద్రపురం, జూలై 19( శ్రీచక్ర)స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ప్లాస్టిక్ నిషేధంపై గ్రామస్థులకు అవగాహన కలిగించడం కోసం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు.ప్రతీ ఒక్కరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ ను పూర్తిగా నిషేధించి కాటన్ కవర్స్ ను వాడాలని, డ్రైనేజీలలో ఎలాంటి వ్యర్థ పదార్థాలు వేయరాదని, ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సర్పంచ్ గ్రామస్తులను ఈసందర్భంగా కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరున అనేక కార్యక్రమాలు చేపడుతుందని,మోడీ 11 సంవత్సరముల సుపరిపాలనలో స్వచ్ఛ భారత్ కు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని గ్రామస్థులకు తెలియజేశారు.అనంతరం గ్రామస్థులతో కలిసి మొక్కలను నాటి,ప్లాస్టిక్కు పూర్తిగా నిషేధించి కాలుష్యాన్ని అంతమొందించాలని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద రెడ్డి, వార్డ్ సభ్యులు గొల్ల పల్లపపద్మరాజు సచివాలయం,పంచాయతీ రెవిన్యూ,ఆరోగ్య,అంగన్వాడి, డ్వాక్రా సిబ్బంది ఆశాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



భీమవరం జూలై 19,(శ్రీ చక్ర)నరసాపురం పార్లమెంట్ పరిధిలో వైద్యపరంగా ఇబ్బంది పడే కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం సాయంత్రం బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు కేంద్రమంత్రి వర్మ కార్యాలయం ద్వారా అప్లై చేసిన నాలుగు కుటుంబాలకు మంజూరైన నాలుగు లక్షల 70 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కేంద్రమంత్రి వర్మ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందనీ దాంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్, పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా బాధిత కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు తమ కార్యాలయం ద్వారా సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువులును నిషేదించాలి..,

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ దిలీప్ కుమార్..,

కోట జూలై 19 (శ్రీ చక్ర) : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కోట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్లాస్టిక్ వల్ల పర్యావరణం,ఆరోగ్యం ఎలా పాడవుతుందనే అంశం,ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ఇబ్బందుల గూర్చి ప్రజల్లో అవగాహన,ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిదంగా గ్రామాలలో కచ్చితంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్,టీ కప్స్,స్పూన్లు, కిరాణా షాపు వాళ్లు వాడకుండా చర్యలు తీసుకోవాలని షాప్ యజమానులకు ప్రజలకు చెప్పారు. ఈ క్రమంలో ఉత్తమ నెల్లూరు గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ శ్రామికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఉత్తమనెల్లూరు, చీకళ్ళదిబ్బ గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్,ఉపాధి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.





# ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజల్లో అవగాహన రావాలి

## స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో మంత్రి తండ్రి సత్యం







రామచంద్రపురం , జూలై 19(శ్రీచక్ర) సమాజాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తూ, ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు కలిగిస్తున్న ప్లాస్టిక్ నిరోధానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కోరారు. శనివారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారానే మంచి ఆరోగ్యం అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం నాడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరించాలని కోరారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు, సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా చేసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎన్ని సంపదలున్న ఆరోగ్యం లేకుంటే శూన్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనిపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం

### అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ను సందర్శించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్




అనకాపల్లి, జూలై 19 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి ( అప్సెజ్ )లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయు ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ వనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారుస్థానికంగాఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనం తరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపుగురించిఆరాతీశారు.అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20లక్షలఉద్యోగాలకల్పనేధ్యేయంగాతమప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## పి4 మెంటర్ల సమావేశంలో ముఖ్యమంత్రిని కలిసిన శ్రీసిటీ చైర్మన్,ఎండీరాష్ట్ర అభివృద్ధి అజెండాకు మద్దతు ప్రకటన



శ్రీసిటీ,జూలై 19(శ్రీచక్ర):రాష్ట్ర అభివృద్ధి ఎజెండాలో భాగంగా,రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి రూపొందించబడిన పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమంపై చర్చించేందుకు పరిశ్రమ మరియు వ్యాపార రంగాల ప్రముఖులతో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన విందు సమావేశంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం,శ్రీనిరాజు, డాక్టర్ సన్నారెడ్డితో పాటు శ్రీసిటీ పరిశ్రమల తరపు ప్రాతినిధ్యం వహిస్తూ తైజో ఇవామి (ఎండి, ఐఎంఓపి),యుచి టోమిటా (ప్లాంట్ హెడ్, ఐసాన్ ఆటో పార్ట్స్)ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు. ఆయనతో పలు అంశాలపై చర్చలతో పాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వారు ప్రకటించారు.సమావేశానికి ముందు, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులతో డాక్టర్ సన్నారెడ్డి వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డీజీపీ హరీష్ కుమార్ గుప్తా లతో సమావేశమై, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరించారు.శ్రీసిటీని సందర్శించి, అభివృద్ధిని నేరుగా వీక్షించాలని వారిని ఆహ్వానించారు.సానుకూలంగా స్పందించిన అధికారులు,శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలాపాలు తెలుసుకునేందుకు ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు.రాష్ట్ర రాజధానిలో తమ పర్యటనపై డాక్టర్ సన్నారెడ్డి స్పందిస్తూ, ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చలు తమకు ఎంతో విలువైనదంటూ వ్యాఖ్యానించారు. పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు,ఉపాధి సృష్టి దిశగా తమ ముమ్మర ప్రయత్నాలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

# బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలి

### రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి సహాయ సహకారాలు: కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ 21 మందితో బిజెపి నూతన కార్యవర్గం ప్రకటన



భీమవరం, జూలై 19: (శ్రీ చక్ర) రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.శనివారం భీమవరం లోని బిజెపి నర్సాపురం పార్లమెంట్ కార్యాలయంలోజరిగిన బిజెపి జిల్లా పదాధికారులసమావేశం అనంతరం,జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి 21 మందితో కూడిన జిల్లానూతనకమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోదావరి జోనల్ ఇన్చార్జి కాశీ రాజు మాట్లాడుతూ, బిజెపి సంస్థాగత ప్రక్రియలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలోని 25 మండల కమిటీలకు అధ్యక్షులను ఇటీవల ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈరోజు ప్రకటించిన నూతన 21 మంది కమిటీలో 33% మహిళా రిజర్వేషన్ కింద ఏడుగురిని చేర్చుకున్నామని, అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామని ఆయన వెల్లడించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, జిల్లాలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, నర్సాపురం పార్లమెంటు కన్వీనర్ సుభాష్ రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, వివిధ మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.నూతనంగా నియమించబడ్డ బిజెపి జిల్లా కార్యవర్గంజిల్లా ఉపాధ్యక్షులుగా పులపర్తి వెంకటేశ్వర్లు – నరసాపురం, బాలుసు మాధవిలత (మహిళ) ? ఆచంట, యర్రంసెట్టి పద్మారావు ? పాలకొల్లు, సేలం లక్ష్మి పర్వతి (మహిళ) ? ఉండి, కాగిత సురేంద్ర ? భీమవరం, కోరా రామమూర్తి ? ఉండి, ఇంజేటి వెంకటేశ్వరరావు ? ఉండి జిల్లా కోశాధికారిగా కోరెళ్ళ నరసింహారావు, జిల్లా జనరల్ సెక్రటరీలుగా తొట గంగారాజుభీమవరం, దత్తు ప్రసాద్ ? తాడేపల్లిగూడెం, కలిదిండి వినోద్ వర్మభీమవరం.జిల్లా కార్యదర్శులు గా ఆకుల లీలాకృష్ణ ? భీమవరం, నడిపూడి పెద్దిరాజునరసాపురం, అలుగు ప్రమీల రాణి (మహిళ) ?ఆచంట, నమా శ్రీనివాసు రామదేవి (మహిళ) ? భీమవరం





తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.అనంతరం వారితో కాసేపు ముచ్చటించిన సీఎం చంద్రబాబు.




స్వచ్ఛ సర్వేక్షణ్ లో అవార్డు సాధించడం పట్ల తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, సిబ్బందిని అభినందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# యాక్టింగ్ సీఎం... అసలు ఎప్పుడు



విజయవాడ, జూలై 19,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి త్వరలో తన క్యాబినేట్ సహచరులతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పాలన పగ్గాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అప్పగించబోతున్నట్టు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఓ వర్గం వాళ్లు దీన్ని తెగ ప్రచారం నిర్వహించారు. దీనిపై కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో పొత్తులో ఉన్న తెలుగు దేశం, జనసేన మధ్య చీలిక తీసుకురావడానికి వైసీపీకి చెందిన కొంత మంది నేతలు వీటిని వ్యూహాత్మకంగా ప్రచారం చేసారని చెబుతున్నారు. ఇద్దరి మధ్య చిచ్చు రాజేసి అందులో చలిమంటలు కాచుకునే వ్యూహంతోనే ఈ ప్రచారానికి వైసీపీ తెర లేపిందని చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంగా వివిధ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎపుడు తన బాధ్యతలను వేరే వాళ్లకు అప్పగించిన దాఖలాలు లేవు. ఇలా వేరే వాళ్లు ఇంఛార్జ్ ప్రైమ్ మినిస్టర్, ఇంఛార్జ్ ముఖ్యమంత్రులనేవి రాజ్యాంగంలో లేవు.ఒకవేళ ప్రధాని గానీ, ముఖ్యమంత్రి కానీ.. తమకు వీలు లేనపుడు తమకు సంబంధించిన ఫైల్స్ క్లియర్ చేయమని తమ క్యాబినేట్ సహచరుల్లో ఎవరికైనా ఒకరికి బాధ్యతలు అప్పగించవచ్చు. కేవలం గవర్నర్ ను తెలిగిస్తే.. మాత్రమే వేరే వాళ్లకు ఇంఛార్జ్ గవర్నర్

## ట్రెండింగ్ లో పవన్

పదవులను అప్పగించడం అనేది రాజ్యాంగంలో ఉంది. ఇక చంద్రబాబు నాయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గానీ.. మాజీ సీఎం కేసీఆర్ కానీ విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు ఎక్కడా ఇంచార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగించిన దాఖలాలు లేవు. అక్కడి నుంచే ఆన్ లైన్ లోనే సమీక్షలు నిర్వహించేవారని గుర్తు చేస్తున్నారు. అయితే ఉప ముఖ్యమంత్రులను గౌరవించడంలో చంద్రబాబే తర్వాతే ఎవరైనా అని టీడీపీ, జనసేన శ్రేణులు చెబుతున్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో చాలా మంత్రి డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా.. వారి ఫోటోలను ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించని దాఖలాలు లేవు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తన ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం ఫోటోలను ఉంచారనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే వైసీపీ నేతల మాత్రం చంద్రబాబు నాయుడు ఏ దిక్కు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవన్ ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం సీఎం అందుబాటులో లేనపుడు తన క్యాబినేట్ లో ఓ మంత్రికి ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించవచ్చు. ఇది పూర్తిగా సీఎం విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ పవన్ కళ్యాణ్ కు బాధ్యతలు అప్పగించాలనుకుంటే చంద్రబాబు ఇంఛార్జ్ సీఎంగా ఆయన్ని నియమించవచ్చు. రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి పదవి లేదు. క్యాబినేట్ పదవిలో భాగంగా ఏర్పడిన పదవి మాత్రమే. అయితే ముఖ్యమంత్రి ఇతర దేశాలకు వెళ్లినపుడు కానీ.. ఆయన ఆరోగ్యం బాగాలేపుడు తన క్యాబినేట్ సహచరులుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.పవన్ ఏపీ సీఎం' ఇప్పుడిదే ట్రెండింగ్.. ఏ వెబ్ సైట్ చూసినా.. ఏ సోషల్ మీడియా ఓపెన్ చేసినా పవన్ సీఎం అంటూ హోరెత్తిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లు, కొన్ని మీడియా వెబ్‌సైట్లు "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాత్కాలికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్నారు" అనే ప్రచారాన్ని చేస్తున్నాయి. జనసేన అభిమానులు ఈ వార్తను ఆనందంగా పంచుకుంటూ, "మన కలలు నెరవేరాయి" అంటూ పోస్టులు చేస్తున్నారు. అయితే, ఈ వార్తకు ఉన్న ఆధారాలు ఏమిటి? వాస్తవం ఏమిటి? అసలు ఇది సాధ్యమేనా? అన్నది ప్రశ్న.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ తాత్కాలికంగా సీఎంగా బాధ్యతలు తీసుకోనున్నారంటూ పలు సోషల్ మీడియా ఖాతాలు ప్రచారం ప్రారంభించాయి. కొన్ని యూట్యూబ్ ఛానెల్‌లు దీనిని "బ్రేకింగ్ న్యూస్"గా ప్రసారం చేశాయి. దీని మీదే ఆధారపడి జనసేన అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది చంద్రబాబు వ్యూహమేనా? లేక ఎవరో మంట పెట్టే ప్రయత్నమా? అన్నది అందరికీ డౌట్ కొడుతోంది. ఈ ప్రచారం గమనిస్తే, ఇది ఒక రాజకీయ మాయాజాలంగా కనిపిస్తోంది. చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళు_న్న నేపథ్యంలో ఆ సమయంలో పవన్‌ను తాత్కాలికంగా సీఎం చేస్తారన్న ఊహాగానాలు వ్యాప్తి చెందడం, టీడీపీ-జనసేన మధ్య అపోహలు కలిగించాలన్న కుట్రగా అనిపిస్తోంది. చంద్రబాబు రాజకీయంగా ఎంత అప్రమత్తుడో అందరికీ తెలిసిందే.

# ట్రాఫిక్ కష్టాలకు ఏఐ చెక్

విశాఖపట్టణం, జూలై 19, విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపుల్ కార్పొరేషన్ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే 'సారథి' వ్యవస్థను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. ముఖ్యమైన కూడళ్లలో దీనిని పరిశీలించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ఉల్లంఘనలు తగ్గించడంలో సహాయపడుతుందిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. అదేనండీ కృత్తిమ మేధ. మనిషి మెదడు నుంచి ఉద్భవించిన గొప్ప ఆలోచన.. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఏఐతో కూడా లాభాలతో పాటే నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెప్తుంటారు. నష్టాల సంగతి పక్కనబెడితే ఏఐ సాయంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సరికొత్త ఆలోచన చేస్తోంది. విశాఖపట్నంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే (సిస్టమేటిక్ ఆగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) సింపుల్‌గా చెప్పాలంటే సారథి అనే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని ప్రారంభించినట్లు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది.ట్రాఫిక్ పోలీసుల సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా ఈ సారథిని జీవీఎంసీ అమలు చేయనుంది. ఐదు ప్రైవేట్ టెక్ కంపెనీల సాయంతో ముఖ్యమైన కూడళ్ల వద్ద సారథి విధానాన్ని పరీక్షించనున్నారు. ఏఐతో పనిచేసే సారథి వ్యవస్థలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్, రెడ్ లైట్ వయెలేషన్ డిటెక్షన్, ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ వంటి సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక నెల పాటు విశాఖలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ట్రాఫిక్ రాకపోకల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు తగ్గించడం, టెక్నాలజీ సాయంతో స్మార్ట్ గవర్నెన్స్ అందించడం ఈ సారథి ముఖ్య ఉద్దేశాలని జీవీఎంసీ వెల్లడించింది. నెల రోజుల పరిశీలన తర్వాత.. వివిధ అంశాలపై నివేదిక తయారు చేసి.. ఆ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారు.మరోవైపు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పారిశుద్ధ్య పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికుల పనితీరును ప్రతి ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని.. ప్రతి క్లాప్ వాహనం మూడు ట్రిప్పులు వేయడం తప్పనిసరని స్పష్టం చేశారు. చెత్త సేకరణ సమయంలో మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని.. కంపాక్టర్ బిన్ల స్థానాలు మారుస్తూ ఉండాలని ఆదేశించారు

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జి

విశాఖపట్టణం, జూలై 19, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రోజుల తరబడి చూసి ఎంజాయ్ చేసే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటోంది. అలాంటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో వైజాగ్‌లో గ్లాస్ వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఆగస్టు 15 నాటికి పర్యాటకులకు కొత్త అనుభూతిని మిగల్చేందుకు సిద్ధమవుతోంది టూరిజం డిపార్టమెంట్. వైజాగ్ అంటే అందమైన బీచ్ మొదట గుర్తుకు వస్తుంది. తర్వాత కైలాసగిరి ఇలా ప్రతి ప్రదేశం మనల్ని మైమరిచిపోయేలా చేస్తాయి. ఇప్పుడు మరో స్పెషల్ అట్రాక్షన్ ఇందులో చేరింది. కైలాసగిరిలో ఏర్పాటు అవుతున్న గాజు వంతెన విశాఖకు మరింత హంగును తీసుకురానుంది. విశాఖపట్నం వెళ్లిన వాళ్లు బీచ్, కైలాసగిరికి వెళ్లిరాకుండా వారి టూర్ కంప్లీట్ కాదు. అందుకే ఆ ఆసక్తిని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా గ్లాస్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కైలాసగిరి హిల్‌టాప్ అంటే టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. దీని పొడవు సుమారు 50 మీటర్లు ఉంటుంది. అంటే 167 అడుగులు అన్నమాట. పూర్తిగా పారదర్శక గాజుతో కూడిన కాంటిలివర్ టెక్నాలజీ ఆధారంగా నిర్మిస్తున్నారు. ఇది పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పెద్ద గాజు వంతెనగా రికార్డు సృష్టించబోతోంది. దీని కోసం ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీనికి మరిన్ని ద్వెంచ్‌లను జోడించేందుకు మరో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నారు.ది పూర్తి అయితే దీనిపై నడిచి విశాఖ అందాలను చూడొచ్చు. పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతపరంగా కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై ఒకసారి 40 మంది వరకు నడవచ్చు. ఈ బ్రిడ్జిపై నడుస్తూ సముద్రతీరం, బీచ్‌లైనింగ్, హర్షవర్ధన గిరి, సిటీని చూడవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. బిల్డింగ్ కోడ్, టెన్షన్ టెస్ట్, హైటెక్ బోల్టింగ్ వంటివి అమలు చేస్తున్నారు. సాహసోపేతమైన గేమ్స్ ఇష్టపడే వాళ్లకు జిప్‌లైన్, స్కైసైక్లింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. జిప్ లైన్ 150 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి అనుబంధంగానే స్కైస్లైక్లింగ్ రెడీ అవుతుంది. గత ఏడాది నవంబర్‌లో పనులు మొదలు అయ్యాయి. ఈ వేసవికి అందుబాటులోకి తీసుకురావాలని చూశారు. కానీ అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ఇప్పుడు ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి నగర ప్రజలకు పర్యాటకులకు అందివ్వాలని చూస్తున్నారు.

# అచ్చెన్నకు వరుస కష్టాలు



శ్రీకాకుళం, జూలై 19, కింజారపు కుటుంబం అంటే సిక్కోలు జిల్లాలో తిరుగులేదు. ఇప్పుడు ఆ కుటుంబం నుంచి ఒకరు రాష్ట్రమంత్రిగా, మరొకరు కేంద్ర మంత్రిగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా కింజారపు రామ్మోహన్ నాయుడు పౌరవిమానయాన శాఖను చేపట్టారు. యువకుడు కావడంతో ఆయనకు ఢిల్లీలో చంద్రబాబు కీలక బాధ్యతలను అప్పగించారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయిన రామ్మోహన్ నాయుడు మంచి పేరు సంపాదించుకున్నాడు. అయితే ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం ఘటనతో కొంత ఇబ్బంది పడినా ఆయన పనితీరు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. రామ్మోహన్ నాయుడుకు తెలుగుదేశం పార్టీలోనూ మంచి ప్రయారిటీ లభిస్తుంది... సైకిల్ తో సమానంగా వ్యవసాయశాఖ కావడంతో... అయితే ఇదే సమయంలో రామ్మోహన్ నాయుడు బాబాయి అచ్చెన్నాయుడు మాత్రం మంత్రిపదవిలో ఉన్నా ఆనందం మాత్రం లేదు. అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండటమే ఇందుకు కారణం. అందరు మంత్రులదీ ఒక ఎత్తు. అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయ శాఖ మరొక ఎత్తు. నిరంతరం ఏదో ఒక సమస్య అచ్చెన్నాయుడును శాఖాపరంగా వెంటాడుతూనే ఉంది. ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. క్షణం తీరిక లేకపోయినా ఏదో ఒక సమస్య మెడకు వచ్చి చుట్టుకుంటుంది. ఒక సమస్య నుంచి బయటపడ్డామని భావించే లోపు మరొక సమస్య వచ్చి పడుతుండటంతో అచ్చెన్నాయుడుకు ఊపిరిసలపకుండా చేస్తున్నాయనే చెప్పాలి. సహజంగా హోం మంత్రికి కొన్ని ఇబ్బందులుంటాయి. కానీ అదేమి విచిత్రమో కానీ ఈ ఏడాదికాలంలోనే వ్యవసాయ శాఖ మంత్రికి వచ్చినన్ని కష్టాలు ఏ శాఖకు రాలేదంటే అది అచ్చెన్న దురదృష్టమేనని సొంత పార్టీ నేతలే అంటున్నారు. వ్యవసాయ శాఖలో మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు పనితీరుపైన కూడా ఇవి ప్రభావం చూపే అవకాశముందంటున్నారు. పొగాకు, మిర్చి, మామిడి పంటలకు సరైన గిట్టుబాటు రాకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. దీంతో విపక్షనేత వైఎస్ జగన్ మూడు చోట్లకు మిర్చి రైతులను గుంటూరులోనూ, పొగాకు రైతులను పొదిలిలోనూ, మామిడి రైతులను చిత్తూరులోనూ పరామర్శించారు. దిగుబడి ఈ ఏడాది ఎక్కువ కావడంతో గిట్టుబాటు ధరలు లభించడం లేదని ప్రభుత్వం చెబుతోంది.ఢిల్లీ చేరుకున్న సిట్ టీం ఖరీఫ్ ప్రారంభం కావడంతో... ఖరీఫ్ సాగు ప్రారంభమయిన నేపథ్యంలో రైతులు అన్ని పంటలను వేశారు. దీనికి తోడు నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించినా వానలు కూడా పడకపోవడంతో సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసిన పంటలు కూడా నీరు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది.దీం తో పాటు యూరియా దొరక్క రైతులు రోడ్డెక్కుతున్నారు. యూరియా కొరత కారణంగా రైతులు రైతుసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరొక వైపు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా జమ కాకపోవడంతో మొత్తం మీద అచ్చెన్న శాఖ అస్తవ్యస్థంగా మారిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# మామిడి రైతులకు రూ.260కోట్లు

తిరుపతి, జూలై 19, (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మామిడి రైతులకు శుభవార్త అందించారు. తోటాపురి మామిడి మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం ఆదేశాల మేరకు మామిడి రైతుల సంక్షేమం కోసం రూ. 260 కోట్లను విడుదల చేసింది.ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తోటాపురి మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేయనున్నాయి. దీనికి గాను రోజుకు రూ. 4 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. ఈ నిర్ణయం మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో నష్టపోయిన రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో వేలాది మంది రైతులు ఈ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందనున్నారు.రైతులకు అందే సబ్సిడీ నిధులను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రైతులు తమ ఖాతాల వివరాలను తనిఖీ చేసుకోవాలని అధికారులు సూచించారు. మద్దతు ధరతో పాటు ఈ ప్రత్యక్ష నిధుల జమతో రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ధరల స్థిరీకరణ పథకం కింద పూర్తి మద్దతు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రైతుల నష్టాలను నివారించేందుకు కేంద్రంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి.రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, తోటాపురి మామిడి కొనుగోళ్లు ఆగస్టు 2025 వరకు కొనసాగుతాయి. ప్రాసెసింగ్ సంస్థలు కనీసం రూ. 8 నుంచి రూ. 12 వరకు మద్దతు ధరగా చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. దీనివల్ల రైతులకు మరింత మెరుగైన ఆదాయం లభించనుంది.ఈ నిర్ణయంతో రైతులకు పెద్ద ఊరటనిచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ, ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.



# ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్

విజయవాడ, జూలై 19, ఏపీ సర్కార్ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా వివిధ రకాల డ్రోన్ సేవలను అందిచనుంది. వ్యవసాయం,న్యాఘ, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ సేవలు ఉపయోగపడనున్నాయి. టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం,న్యాఘ, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది.డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు.డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది.

# 60 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ ప్లాన్

విజయవాడ, జూలై 19, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది ఇందుకోసం సెప్టెంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని. అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా?. సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు. నమ్మకమైన, నీతినీజాయితీ లున్న వారిని ఇన్ ఛార్జులుగా ఎంపిక చేయడంతో పాటు అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

# స్పోర్ట్స్ న్యూస్

## రుతురాజ్ గైక్వాడ్ సంచలన నిర్ణయం



భారత క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్‌తో తన ఒప్పందం నుంచి వైదొలిగాడు. ఈ వార్తను యార్క్‌షైర్ క్రికెట్ క్లబ్ శుక్రవారం (జులై 18న) అధికారికంగా ప్రకటించింది.ఇండియా 'ఏ' జట్టు మాజీ కెప్టెన్ రుతురాజ్, జులై 22న సర్రే జట్టుతో జరగనున్న తన మొదటి కౌంటీ మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడని చాలా మంది ఆశించారు. అయితే రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లాండ్‌కు రాలేదని యార్క్‌షైర్ కౌంటీ ధ్రువీకరించింది. వ్యక్తిగత కారణాల వల్ల రుతురాజ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రుతురాజ్ గైక్వాడ్ ఆకస్మికంగా వైదొలగడానికి గల సరైన కారణం ఇప్పటివరకు వెల్లడి కాలేదు.రుతురాజ్ గైక్వాడ్ వైదొలగడంపై యార్క్‌షైర్ జట్టు ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా తన నిరాశను వ్యక్తం చేశాడు. ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తు రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో ప్రస్తుతం రావడం లేదు. ఈ సీజన్‌లో రుతురాజ్ మా జట్టులో ఉండకపోవడం నిరాశ కలిగిస్తుంది. అతను వైదొలగడానికి గల కారణాన్ని నేను చెప్పలేను. కానీ అంతా సవ్యంగా జరుగుతుందని ఆశిస్తున్నాము. రుతురాజ్ బదులుగా ప్రత్యామ్నాయ ఆటగాడిని బరిలోకి దింపగలమా అనేది పరిశీలిస్తున్నాం. కానీ మ్యాచ్‌కు ఇంకా రెండు లేదా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకోవడం కష్టం." అని వెల్లడించాడు.రుతురాజ్ గైక్వాడ్ యార్క్‌షైర్ జట్టు తరపున ఐదు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో, లిస్ట్ 'ఏ' మ్యాచ్‌లలో ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. అంతకుముందు ఐపీఎల్ 2025 టోర్నమెంట్ ప్రారంభంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహించిన రుతురాజ్.. మోచేతి గాయం కారణంగా టోర్నమెంట్ మధ్యలో వైదొలిగాడు. ఏప్రిల్ 8 తర్వాత అతను ఏ అధికారిక మ్యాచ్‌లోనూ ఆడలేదని గమనార్హం.ఇటీవల భారత 'ఏ' జట్టుతో ఇంగ్లాండ్‌కు పయనమైన రుతురాజ్ గైక్వాడ్ అక్కడ ప్రాక్టీస్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు. అయినప్పటికీ, అనధికారిక టెస్ట్ సిరీస్‌లలో అతను బరిలోకి దిగలేదు. అతని కౌంటీ మ్యాచ్‌లో పాల్గొనడం అతని క్రికెట్ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారుతుందని ఆశించగా, ఈ ఆకస్మిక వైదొలగడం అతని అభిమానులలో తీవ్ర నిరాశను కలిగించింది.

## చరిత్ర సృష్టించిన యువ సంచలనం ఒలీవియా స్మిత్

కెనడాకు చెందిన 20 ఏళ్ల యువ ఫుట్‌బాల్ సంచలనం ఒలీవియా స్మిత్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తోంది. లివర్‌పూల్ నుంచి ఆర్సెనల్ క్లబ్‌కు 10 లక్షల పౌండ్లు(సుమారు రూ.11.3 కోట్లు లేదా 1.34 మిలియన్ యూఎస్ డాలర్లు) ప్రపంచ రికార్డు బదిలీ మొత్తంతో ఒలీవియా స్మిత్ చేరారు. ఈ భారీ ఒప్పందంతో ఒలీవియా స్మిత్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా అవతరించింది.ఈ బదిలీ గతంలో చెల్సియా అమెరికన్ స్టార్ నావోమి గిర్మా కోసం శాన్ డియాగో వేవ్‌కు 9 లక్షల పౌండ్ల (రూ.10.2 కోట్లు) రికార్డును బద్ధలు కొట్టింది. ఆర్సెనల్ మహిళా ఫుట్‌బాల్ డైరెక్టర్ క్లెయిర్ వీట్ల ఈ యువ స్టార్‌ను ప్రశంసిస్తూ.. "ఆమె ఆటలోని అత్యంత ప్రతిభావంతులైన యువ క్రీడాకారిణుల్లో ఒకరు.క్లబ్‌లో ఆమె మరింత అభివృద్ధి చెందడానికి గొప్ప సామర్థ్యం ఉంది." అని అన్నారు.అయితే ఈ రికార్డు బదిలీ తర్వాత కూడా మహిళల ఫుట్‌బాల్ ఆటతో పోలిస్తే ఆర్థికంగా చాలా వెనుకబడి ఉంది. ఉదాహరణకు 2017లో నేమార్ బార్సిలోనా నుంచి పీఎస్జీకి రికార్డు స్థాయిలో 262 మిలియన్ల అమెరికా డాలర్ల(సుమారు రూ.2,200 కోట్లు)కు బదిలీ అయ్యాడు. ఇది ఒలీవియా స్మిత్ బదిలీ మొత్తం కంటే దాదాపు200 రెట్లు ఎక్కువ. కిలియన్ ఎంబాప్పే పీఎస్జీ కోసం 216 మిలియన్ అమెరికన్ డాలర్లకు సంతకం చేశాడు. అతను ఇప్పటివరకు రెండో అత్యంత ఖరీదైన ఆటగాడు.ఒలీవియా స్మిత్ నార్త్ లండన్ క్లబ్‌తో 4 సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆమె కెరీర్ రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. పెన్ స్టేట్‌తో బలమైన కాలేజియేట్ సీజన్ తర్వాత, ఆమె 2023లో స్పోర్టింగ్ లిస్బన్లో చేరింది. అక్కడ 28 మ్యాచ్‌లలో 16 గోల్స్ చేసింది. ఒక సంవత్సరం తర్వాత, ఆమె లివర్‌పూల్లో చేరి 25 మ్యాచ్‌లలో తొమ్మిది గోల్స్ సాధించింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో కూడా ఒలివియా స్మిత్ తనదైన ముద్ర వేసుకున్నారు. ఆమె 2019లో కేవలం 15 సంవత్సరాల వయస్సులో కెనడాకు చెందిన అతి పిన్న వయస్కురాలైన అంతర్జాతీయ క్రీడాకారిణిగా అరంగేట్రం చేసింది.ఆర్సెనల్ ప్రధాన కోచ్ రెనీ స్లెగర్స్ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ.. "ఒలీవియా ఒక ఉత్తేజకరమైన యువ క్రీడాకారిణి, ఆమె ఆర్సెనల్‌కు గొప్ప సహకారం అందిస్తుందని మేము నమ్ముతున్నాము. ఆమె మానసిక స్థితి, వ్యక్తిత్వం మమ్మల్ని ఆకట్టుకున్నాయి. ఆమె ఇంత చిన్న వయస్సులోనే రెండు యూరోపియన్ లీగ్‌లలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది" అని అన్నారు. ఒలీవియా స్మిత్ కూడా ఈ కొత్త సవాలుకు ఉత్సాహంగా ఉన్నారు.





## "అసలు మారడు ఈ మామ!".. నవ్వులు పూయించిన పాక్ మాజీ ప్లేయర్!

కొన్ని విషయాలు కాలంతో మారవు అంటారు. దానికి ఉదాహరణగా పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ వికెట్ కీపింగ్‌ను చెప్పవచ్చు. సుమారు 15 సంవత్సరాల క్రితం కమ్రాన్ అక్మల్ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ప్రధాన వికెట్ కీపర్‌గా ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న మాజీ ఆటగాళ్ల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో కమ్రాన్ అక్మల్ చేసిన ఒక పని, అభిమానులను మళ్లీ 2010ల నాటికి తీసుకెళ్లింది. అప్పుడు, ఇప్పుడు ఒకే విధంగా కమ్రాన్ అక్మల్ చేసిన పొరపాట్లను పోల్చి అతడిని ఆటపట్టిస్తున్నారు.ఇంగ్లాండ్‌లో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఇంగ్లాండ్ ఛాంపియన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు వికెట్ కీపర్‌గా కమ్రాన్ అక్మల్ బరిలోకి దిగినప్పుడు అభిమానులు అతను పొరపాటు చేస్తాడని ఎదురుచూశారు. వారిని అక్మల్ నిరాశపరచలేదు.ఇంగ్లాండ్ జట్టు 161 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు.. ఆటలోని ఆరో ఓవర్‌ను స్పిన్నర్ షోయబ్ మాలిక్ వేశాడు. అప్పుడు బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లాండ్ ఆటగాడు బిల్ మస్టర్డ్ క్రీజు వదిలి బంతిని బాదడానికి ప్రయత్నించాడు. కానీ బంతి అతన్ని ఏమార్చి, వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ చేతుల్లోకి చేరింది.బిల్ మస్టర్డ్ క్రీజు వదిలి బయటకు రావడంతో కమ్రాన్ అక్మల్‌కు సులువుగా స్టంపింగ్ చేసి అవకాశం వచ్చింది. కానీ అక్కడే ఆసక్తికరమైన సంఘటన జరిగింది. చేతికి వచ్చిన బంతిని లడ్డులా పట్టుకుని స్టంపింగ్ చేయకుండా కళ్లు మూసి ఆట ఆడాడు కమ్రాన్ అక్మల్. బంతి కమ్రాన్ అక్మల్ గ్లవ్స్‌కు తగిలి జారిపోవడంతో, మస్టర్డ్ నెమ్మదిగా క్రీజులోకి తిరిగి వచ్చాడు. ఈ పొరపాటు, అక్మల్ తన ఆట రోజుల్లో చేసిన అనేక పొరపాట్లను అభిమానులకు గుర్తు చేసింది.ఈ సంఘటనను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లతో హోరెత్తించారు. ఒక అభిమాని, "2010ల జ్ఞాపకాలను తిరిగి మాకు తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు కామి భాయ్" అని పోస్ట్ చేశాడు. మరొకరు "ఇది చూస్తుంటే నాకు 14 ఏళ్లు వెనక్కి వచ్చినట్లు అనిపిస్తుంది, కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు" అని కమ్రాన్ అక్మల్‌ను ఆటపట్టించారు. ఇంటర్నెట్‌లో మీమ్ క్రియేటర్లకు ఇది ఒక పెద్ద విందుగా మారింది.

## యువరాజ్, ఏబీడీ, గేల్ సహా దిగ్గజాల సమరం షురూ.. జట్ల పూర్తి వివరాలివే!

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్(చిఅఒ) 2025 బర్మింగ్‌హామ్‌లో జులై 18 నుంచి ప్రారంభమైంది. ఇందులో క్రికెట్ దిగ్గజాలకు చెందిన 6 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, వెస్టిండీస్ దేశాలకు చెందిన లెజెండ్స్ జట్లు ఈ టీ20 ఫార్మాట్ టోర్నమెంట్‌లో పోటీ పడుతున్నాయి. యువరాజ్ సింగ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ వంటి ప్రముఖ ఆటగాళ్లు ఈ టోర్నమెంట్‌లో భాగమవుతున్నారు. వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025లో మొత్తం 15 మ్యాచ్‌లు ఆడబడతాయి. లీగ్ దశలో అన్ని జట్లు ఒకదానితో ఒకటి ఒక్కోసారి తలపడతాయి. ఆ తర్వాత సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జులై 31న, ఫైనల్ ఆగస్టు 2న జరుగుతాయి. అన్ని లెజెంట్ల వివరాలు ఇవే..ఇంగ్లాండ్ చాంపియన్స్: ఇయాన్ మోర్గాన్, మొయిన్ అలీ, అలిస్టర్ కుక్, ఇయాన్ బెల్, రవి బొపారా, సమిత్ పటేల్, లియామ్ ప్లంకెట్, క్రిస్ ట్రెమ్లెట్, అజ్మల్ షెహజాద్, డిమిత్రి మస్కరేన్హాస్, ఫిల్ మస్టర్డ్,టిమ్ ఆంబ్రోస్, ర్యాన్ సైడ్‌బాటమ్, స్టువర్ట్ మీకర్, ఉస్మాన్ అఫ్జల్.భారత ఛాంపియన్స్: యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప, అంబటి రాయుడు, పీయూష్ చావ్లా, స్టువర్ట్ బిన్నీ, వరుణ్ ఆరోన్, వినయ్ కుమార్, అభిమన్యు మిథున్, సిద్ధార్థ్ కౌల్, గుర్కీరత్ మాన్.దక్షిణాఫ్రికా చాంపియన్స్: ఏబీ డివిలియర్స్, హాషీమ్ ఆమ్లా, క్రిస్ మోరిస్, ఆల్బీ మోర్కెల్, జేపీ డుమిని, ఇమ్రాన్ తాహిర్, వేన్ పార్నెల్, జేజే స్మట్స్, హార్డస్ విల్జోయెన్, రిచర్డ్ లెవీ, డెన్ విలాస్, ఎస్‌జే ఎర్వీ, డువాన్ ఒలివియర్, మోర్నే వాన్ విక్, ఆరోన్ ఫాంగిసో.ఎఔఆ లబ ఇఔఉ: ఒకే గ్రౌండ్‌లో 978 పరుగులు.. భారత్‌కు కొత్త తలనొప్పి!ఎఔఆ లబ ఇఔఉ : ఒకే గ్రౌండ్‌లో 978 పరుగులు.. భారత్‌కు కొత్త తలనొప్పి!వెస్టిండీస్ ఛాంపియన్స్: క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, డ్వేన్ బ్రావో, లెండిల్ సిమన్స్, డ్వేన్ స్మిత్, షెల్డన్ కాట్రెల్, శివనారాయణ్ చందర్‌పాల్, చాడ్విక్ వాల్టన్, షానన్ గాబ్రియెల్, ఆష్లే నర్స్, ఫిడెల్ ఎడ్వర్డ్స్, విలియం పెర్కిన్స్, సులేమాన్ బెన్, దేవ్ మహమ్మద్, నికితా మిల్లర్.పాకిస్థాన్ ఛాంపియన్స్: సర్ఫరాజ్ అహ్మద్, షర్జీల్ ఖాన్, వహాబ్ రియాజ్, ఆసిఫ్ అలీ, షాహిద్ అఫ్రిది, కమ్రాన్ అక్మల్, ఆమిర్ యామీన్, సోహైల్ ఖాన్, సోహైల్ తన్వీర్




## షమీకి కమ్‌బ్యాక్ కష్టాలు.. దేశవాళీ క్రికెట్‌పైనే గంపెడు ఆశలు..!




ఒకప్పుడు ప్రధాన పేసర్‌గా భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన మహ్మద్ షమీ  ఇప్పుడు చోటు కోసం ఎదురుచూస్తున్నాడు. మునపటి పేస్ పవర్ తగ్గడంతో అతడిని తీసుకునేందుకు సెలెక్టర్లు ఆసక్తి చూపించడం లేదు. ఐపీఎల్ 18వ సీజన్‌లో ఇంగ్లండ్ పర్యటన కు దూరమైన ఈ పేసర్ ఫామ్ చాటుకునేందుకు సిద్ధమవుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనతో పునరాగమనం చేయాలని అనుకుంటున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న దేశవాళీ సీజన్‌లో ఈ స్పీడ్‌స్టర్ బెంగాల్ తరఫున బరిలోకి దిగనున్నాడు.శనివారం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ 50 మంది ప్రాబబుల్స్‌ను ప్రకటించింది. ఇందులో షమితో పాటు ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న పేసర్ ఆకాశ్ దీ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్‌లు కూడా ఉన్నారు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అదరగొడుతున్న కుర్రాడు అభిషేక్ పొరెల్ సైతం ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు.మ్‌బ్యాక్ చేయడం ఏ క్రికెటర్‌కైనా కష్టమే. ఇప్పుడు షమీ అలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. వన్డే వరల్డ్ కప్ 2023 అనంతరం గాయం కారణంగా జట్టుకు దూరమైన షమీ.. ఏడాది తర్వాత ఎంట్రీ ఇచ్చాడు. దేశవాళీలో రెండు మ్యాచుల్లో సత్తా చాటిన అతడు ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ కు ప్రాతినిధ్యం వహించాడు.కానీ, ఈ పేస్ గన్ ఈ మెగా టోర్నీలో పెద్దగా ఆకట్టుకోలేదు. ఆరెంజ్ ఆర్మీని తీవ్రంగా నిరాశపరుస్తూ 9 మ్యాచుల్లో కేవలం ఆరు వికెట్లు తీశాడంతే. మునపటిలా రాణించలేకపోవడంతో ఇంగ్లండ్ టూర్‌కు అతడిని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. సో.. ఇక ఉన్నదారి దేశవాళీలో వికెట్ల వేటతో అందరి దృష్టిని ఆకర్షించడమే. డొమెస్టిక్ సీజన్ 2025-26 ఆగస్టులో మొదలవ్వనుంది.బెంగాల్ ప్రాబబుల్స్ : అభిమన్యు ఈశ్వరన్, షమీ, అనుస్తుప్ మజుందార్ సుదీప్ ముఖర్జీ, సుదీప్ కుమార్, అభిషేక్ పొరెల్(వికెట్ కీపర్), షకిర్ హబిబ్ గాంధీ (వికెట్ కీపర్), కజీ జునైద్ సైఫీ, షహబాజ్ అహ్మద్, ప్రదీప్త ప్రమాణిక్, ప్రిత్తిక్ ఛటర్జీ, కరన్ లాల్, ఆకాశ్ దీప్ ముకేశ్ కుమార్ సింధు జైస్వాల్, ఇషాన్ పొరెల్, మహ్మద్ కైఫ్ శుభమ్ ఛటర్జీ, సుమంత గుప్త.. తదితరులు ఉన్నారు.


## ముగిసిన హెచ్‌సిఎ సమావేశం అంబుడ్స్ మెన్ గా సురేష్, ఎథిక్స్ ఆఫీసర్ గా బాను

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వార్షిక సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంబుడ్స్ మెన్ గా జస్టిస్ సురేష్ కుమార్ ఖైత్, హెచ్ సిఎ ఎథిక్స్ ఆఫీసర్ గా క భానును ఎన్నుకున్నారు.హెచ్‌సిఎ స్కామ్ కేసులో అధ్యక్షుడు జగన్మోహన్ రావు అరెస్టు చేసిన సందర్భంగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెచ్ సిఎ సమావేశాన్ని అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రయత్నించింది. కొత్తగా 300 క్లబ్‌లకు అవకాశం ఇవ్వాలని టిసిజెఎసి డిమాండ్ చేస్తోంది. స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు టిసిజెఎసి మెంబర్స్ యత్నించగా పోలీసుల వారిని అడ్డుకుని స్టేషన్ కు తరలించిన విషయం తెలిసిందే.



## పాకిస్థాన్‌కు బిగ్ షాక్.. ఆసియా కప్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం!

ఆసియా కప్‌పై ఢాకాలో జరగనున్న సమావేశంపై సందిగ్ధత నెలకొంది. బీసీసీఐ ఈ సమావేశానికి హాజరుకావడానికి నిరాకరించింది. దీని వెనుక పెద్ద కారణం కూడా బయటపడింది. ఆసియా కప్ సమావేశం వేదికను మార్చకపోతే, బీసీసీఐ టోర్నమెంట్‌ను బహిష్కరించే అవకాశం ఉంది. సమాచారం ప్రకారం.. ఢాకాలో ఆసియా కప్‌కు సంబంధించిన సమావేశం జరిగితే, టోర్నమెంట్‌కు సంబంధించి తీసుకునే ఎలాంటి పరిష్కారాలనైనా తాము బహిష్కరిస్తామని బీసీసీఐ తెలిపింది. భారత్, బంగ్లాదేశ్ మధ్య ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది."ఏసీసీ సమావేశం వేదికను ఢాకా నుండి వేరే చోటికి మార్చితేనే ఆసియా కప్ జరుగుతుంది. ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆసియా కప్ కోసం భారత్‌పై అనవసరంగా ఒత్తిడి చేస్తున్నాడు. వేదికను మార్చమని అతనికి సూచించినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. సమావేశం ఢాకాలో జరిగితే, బీసీసీఐ ఎలాంటి తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తుంది" అని ఓ నివేదిక పేర్కొంది.నివేదిక ప్రకారం.. శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్ క్రికెట్ బోర్డులు కూడా ఢాకాలో జరగనున్న సమావేశానికి హాజరుకావడానికి నిరాకరించాయి. ఇన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ మొహ్సిన్ నఖ్వీ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ఏసీసీ నిబంధనల ప్రకారం.. భారత్ వంటి ప్రధాన దేశం సమావేశానికి హాజరుకాకపోతే ఏ నిర్ణయం కూడా చెల్లదు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఇతర ప్రాంతంలో సమావేశాన్ని నిర్వహించకపోతే.. ఈ సమావేశానికి ఎటువంటి అర్థం ఉండదు. సమావేశానికి కేవలం 5 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ఏసీసీ త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన ఒత్తిడిలో ఉంది.సెప్టెంబర్ 2025లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. అయితే పరిస్థితులు ఇలాగే కొనసాగితే టోర్నమెంట్ వాయిదా పడవచ్చు లేదా రద్దు కూడా కావచ్చు. బీసీసీఐ ఆసియా క్రికెట్ కౌన్సిల్‌లో కీలక భాగం. ఒకవేళ బీసీసీఐ టోర్నమెంట్‌లో పాల్గొనకపోతే పరిస్థితులు మరింత దిగజారవచ్చు.




# గర్భిణీ స్త్రీలు నేరేడు పండ్లు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



వేసవి చివర్లో, వర్షాకాలం ప్రారంభంలో లభించే నేరేడు పండ్లు కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ చిన్న పండ్లు పోషకాల గని అని చెప్పవచ్చు. వీటిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య ప్రయోజనాలు: మధుమేహ నియంత్రణ: నేరేడు పండ్లు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని జంబోలిన్ అనే గ్లైకోసైడ్ శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. "సమోస, కచోరీ, వడపావ్.. తెగ తింటున్నారా?–కేంద్రం వార్నింగ్" జీర్ణక్రియ మెరుగు: అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. రక్తహీనత నివారణ: ఐరన్ సమృద్ధిగా ఉండటం వల్ల రక్తహీనతతో బాధపడేవారికి చాలా ఉపయోగకరం. రోగనిరోధక శక్తి పెంపు: విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షిస్తాయి. గుండె ఆరోగ్యం: పొటాషియం రక్తపోటును నియంత్రించి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. చర్మ సౌందర్యం: యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడతాయి. గర్భిణీ స్త్రీలు తినవచ్చా? సాధారణంగా, గర్భిణీ స్త్రీలు నేరేడు పండ్లను మితంగా తినవచ్చు. వీటిలోని పోషకాలు తల్లికి, బిడ్డకు మేలు చేస్తాయి. ముఖ్యంగా ఐరన్, విటమిన్ సి గర్భధారణ సమయంలో చాలా అవసరం. అయితే, ఏ ఆహార పదార్థమైనా అతిగా తీసుకోకూడదు. గర్భధారణ సమయంలో ఏవైనా కొత్త ఆహారాలు తీసుకునే ముందు, లేదా ఏవైనా సందేహాలుంటే మీ వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. కొంతమందికి నేరేడు పండ్ల వల్ల స్వల్పంగా కడుపు నొప్పి లేదా అసౌకర్యం కలగవచ్చు కాబట్టి, జాగ్రత్తగా ఉండాలి.


# రీల్స్ అతిగా చూస్తున్నారా? అయితే మీ ఆరోగ్యం ప్రమాదంలో పడినట్టే!



ప్రస్తుతం చాలామంది సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో రీల్స్ చూస్తూ టైంపాస్ చేస్తున్నారు. ఒక లెక్కలో చెప్పాలంటే రీల్స్ చూడడం అనేది ఒక వ్యసనంగా మారింది. ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి నిద్రపోయే వరకు అదే పనిగా ఫోన్లో తలపెట్టి రీల్స్ చూస్తున్న వారు లేకపోలేదు. రీల్స్ చూడడం వల్ల కంటి ఆరోగ్యం దెబ్బ రీల్స్, షార్ట్స్ వంటి వీడియోలను గంటలు తరబడి చూస్తున్న చాలామంది వారికి తెలియకుండానే ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. రీల్స్ చూడడం వల్ల కంటి ఆరోగ్యం దెబ్బతింటుంది. రీల్స్ ని అతిగా చూసే అలవాటు ఉన్నవారు తీవ్ర అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రీల్స్ ఎక్కువగా చూడటం వల్ల మానసిక స్థితి కూడా తీవ్రంగా దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. డిజిటల్ ఒత్తిడి ఒక నిశ్శబ్దపు మహమ్మారి అదేపనిగా కంటిన్యూగా స్క్రీన్ చూడడం వల్ల కనురెప్పల కొట్టడం తగ్గుతుందని, ఫలితంగా కళ్ళు పొడిబారడం, చూపు మందగించడం, మైగ్రేన్, నిద్రలేమి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. రీల్స్ షాట్స్ చూస్తున్న వారి సంఖ్య రోజు రోజు పెరుగుతున్న క్రమంలో కళ్ళ పైన పడే ఈ డిజిటల్ ఒత్తిడి ఒక నిశ్శబ్దపు మహమ్మారిలా కంటిచూపును దెబ్బతీస్తుందని హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక కంటి సమస్యలు, శాశ్వత కంటి సమస్యలు గంటలు తరబడి రీల్స్ చూడడం వల్ల ఇటు పిల్లల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని, కళ్లు పొడిబారిపోవడం,హ్రస్వ దృష్టి పెరగడం, చిన్న వయసులోనే మెల్లకన్ను వచ్చే సమస్య కూడా పెరుగుతుందని, పిల్లలను సాధ్యమైనంత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. ఈ అలవాటును నియంత్రించలేకుంటే దీర్ఘకాలిక కంటి సమస్యలు, శాశ్వత కంటి సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. రీల్స్ చూడటం తగ్గించాలంటే ఇలా చెయ్యండి రీల్స్ చూడటం ఒక్కసారే మానుకోలేకున్నా నిదానంగా చూడటం తగ్గించాలి. ఇక మొబైల్ చూసినా, ల్యాప్ టాప్ చూసినా, ఏది చూసినా సరే 20–20–20 రూల్ పాటించాలి. 20 నిముషాలకు ఒకసారి 20 సెకన్ల పాటు చూడాలి. ఇలా అలవాటు చేసుకోవటం వలన కొంతమేర రీల్స్ పిచ్చి నుండి బయటపడవచ్చు. కంటి ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# బాత్రూమ్ కాంపింగ్ గురించి తెలుసుకోకపోతే మీ కొంప కొల్లేరే ..!

బాత్రూమ్ కాంపింగ్ అనే పదం వినడానికి కొత్తగా అనిపించవచ్చు, కానీ ఇది చాలా మందికి తెలియకుండానే చేసే ఒక అలవాటు. సాధారణంగా, ఇది బాత్రూమ్‌లో ఎక్కువ సమయం గడపడాన్ని సూచిస్తుంది. ఇది కేవలం శుభ్రత కోసం కాకుండా, కొన్నిసార్లు వ్యక్తిగత స్థలం కోసం లేదా ఒత్తిడిని తగ్గించుకోవడానికి చేసే చర్యగా కూడా ఉంటుంది. ఆధునిక జీవనశైలిలో, బాత్రూమ్ అనేది కేవలం అవసరాల కోసం మాత్రమే కాకుండా, కొంతమందికి ఒక వ్యక్తిగత ఆశ్రయంగా మారుతుంది. బయటి ప్రపంచం నుండి కాసేపు దూరంగా ఉండి, ప్రశాంతంగా తమతో తాము గడపడానికి ఇది ఒక ప్రదేశం. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వచ్చాక, ఈ "కాంపింగ్" మరింత పెరిగింది. చాలా మంది ఫోన్‌లో వీడియోలు చూస్తూ, సోషల్ మీడియా బ్రౌజ్ చేస్తూ లేదా గేమ్స్ ఆడుతూ బాత్రూమ్‌లో గంటల తరబడి గడిపేస్తుంటారు. జిల్లాల వారీగా ఇలా..!" ఇది మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి, ఆలోచనలకు సమయం ఇవ్వడానికి లేదా కేవలం ఒంటరిగా ప్రశాంతంగా ఉండటానికి ఒక మార్గం కావచ్చు. అయితే, అతిగా బాత్రూమ్‌లో సమయం గడపడం కొన్నిసార్లు కుటుంబ సభ్యులతో సమస్యాత్మకంగా మారవచ్చు లేదా ఇతర పనులను ఆలస్యం చేయవచ్చు. కాబట్టి, బాత్రూమ్ కాంపింగ్ అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, మనసు ప్రశాంతత కోసం చేసే ఒక చిన్న ప్రయత్నంగా కూడా మనం చూడవచ్చు.



# నానబెట్టిన మెంతులు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

3 అరచేతిలో ఇమిడిపోయే చిన్న మెంతి గింజలు... కేవలం వంటకాలకు రుచిని మాత్రమే కాదు, మీ ఆరోగ్యానికి అద్భుతమైన సంపదను అందిస్తాయి. ముఖ్యంగా, వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయం పరగడుపున తినడం వల్ల ఎన్నో అనూహ్యమైన ప్రయోజనాలను పొందవచ్చు. పూర్వకాలం నుండి ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రాముఖ్యత అపారం. నానబెట్టిన మెంతులు జీర్ణవ్యవస్థకు ఒక వరం. వీటిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల ప్రేగు కదలికలు మెరుగుపడి, శరీరం నుండి విష పదార్థాలు బయటపడతాయి. ముఖ్యంగా, మధుమేహంతో బాధపడేవారికి ఇది ఒక దివ్య ఔషధం. మెంతులలో ఉండే సాల్యుబుల్ ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో



సహాయపడుతుంది, ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి మెంతులు ఒక అద్భుతమైన ఎంపిక. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన ఆహార కోరికలు తగ్గుతాయి. ఇది శరీరంలో మెటబాలిజంను వేగవంతం చేసి, కొవ్వును కరిగించడంలో తోడ్పడుతుంది. మహిళలకు అయితే, నానబెట్టిన మెంతులు రుతుక్రమ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి, పాలిచ్చే తల్లులకు పాలు ఉత్పత్తిని పెంచుతాయి. వీటిలోని ఐరన్ రక్తహీనతను నివారిస్తుంది. ఖనీలివతీవట ఃఎ జుట్టు రాలడాన్ని తగ్గించడంలో, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కూడా మెంతులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే, చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా మెంతుల పాత్ర గణనీయం. ప్రతిరోజూ ఉదయం చిన్న కప్పు నానబెట్టిన మెంతులను తీసుకోవడం ద్వారా మీ ఆరోగ్యంలో అద్భుతమైన మార్పులను గమనించవచ్చు. ఈ చిన్న గింజల శక్తిని తక్కువ అంచనా వేయకండి, మీ దైనందిన ఆహారంలో వీటిని భాగం చేసుకోండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించండి!

# యాంటీ బయాటిక్స్ అధికంగా వాడుతున్నారా? పొంచి ఉన్న పెను ప్రమాదం


యాంటీబయాటిక్స్.. మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదంగా మారుతున్న టువంటి పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్రామాలలో యాంటీబయాటిక్స్ వినియోగం అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. చిన్నచిన్న అనారోగ్యాలకు సైతం యాంటీ బయాటిక్స్ వినియోగించడం గ్రామాలలో ప్రధానంగా కనిపిస్తుంది. యాంటీ బయాటిక్స్ వాడకం గురించి గ్రామాలలో సరైన అవగాహన లేకపోవడం కారణంగా, ప్రజలు వాటి గురించి తెలియక విపరీతంగా వినియోగిస్తున్నారు. విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ వాడకం అంతేకాదు జలుబు, దగ్గు, జ్వరం వంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు కూడా యాంటీబయాటిక్స్ ను ఉపయోగిస్తే త్వరగా ఉపశమనం కలుగుతుందని భావించి వాటిని వాడుతన్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో ఇప్పటికీ సరైన వైద్య సహాయం లేకపోవడం వల్ల మెడికల్ షాపులలో అడిగి యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి వాటిని వినియోగిస్తున్న పరిస్థితులు ప్రస్తుతం గ్రామాలలో ఉన్నాయి. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ సమస్య వీటివల్ల అనేక దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. విపరీతంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల బాక్టీరియా అభివృద్ధి చెందినప్పుడు యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సంభవిస్తుంది, ఫలితంగా మనం వాడిన మందులు




ప్రభావవంతంగా ఉండవు. గ్రామీణ ప్రాంతాలలో, ఇది యాంటీబయాటిక్స్ అధిక వినియోగం ఒక ముఖ్యమైన సమస్యగా మారుతోంది. ఈ ప్రాంతాలలోని అనేక మంది ప్రజలు ప్రిస్క్రిప్షన్‌ల లేకుండా స్థానిక ఫార్మసీలపై ఆధారపడి ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల ఇది రెసిస్టెన్స్ ప్రమాదాన్ని పెంచుతుంది. యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా కలుగుతాయి. కొన్ని రకాల యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ కు కారణమవుతాయి. వాంతులు, విరోచనాలు, వికారం, ఎలర్జీ వంటి ఇతర సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇక అవసరం లేనప్పుడు యాంటీబయాటిక్స్ వాడడం అనవసరమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. నిజంగా అవసరం అయినప్పుడు యాంటీబయాటిక్స్ సరిగా పనిచేయని పరిస్థితి వస్తుంది. ఇది అనవసరమైన వైద్య ఖర్చులకు కారణంగా మారుతుంది. ఈ హెల్త్ బెనిఫిట్స్ తెలిస్తే గోరింటాకు వెతికి తెచ్చుకుని మరీ పెట్టుకుంటారు గ్రామాల్లో యాంటీ బయాటిక్స్ వాడకం తగ్గించేలా ఇలా చెయ్యాలి ముఖ్యంగా గ్రామాలలో ఉన్నటువంటి ఈ సమస్యను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలను యాంటీబయాటిక్స్ వాడకం విషయంలో చైతన్యవంతుల్ని చేయాలి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగుపరిచి, మెడికల్ షాపులలో నేరుగా మందులు ఇచ్చే విధానాన్ని అరికట్టాలి. వైద్య సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకుండా నిరోధించేలా చర్యలు తీసుకోవాలి.

# దానిమ్మ తొక్కే కదా అని పారేస్తున్నారా? ఈ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు!

దానిమ్మ గింజలు మాత్రమే కాదు దానిమ్మ తొక్కలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. చాలామంది దానిమ్మ గింజలు ఒలిచిన తర్వాత తొక్కలను పడేస్తూ ఉంటారు. అయితే దానిమ్మ గింజలలో, మాత్రమే కాదు తొక్కలలో ఉండే పోషకాలు మనకు బాగా ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ మరియు ఖనిజాలు ఉంటాయి. దానిమ్మ తొక్కలతో చాలా బెనిఫిట్స్ దానిమ్మ తొక్కలను మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడిలా చేసుకుని టీ చేసుకుని తాగవచ్చు. అంతేకాదు దానిమ్మ తొక్కల నుండి తీసిన సప్లిమెంట్లను కూడా మనం తీసుకోవచ్చు. దానిమ్మ తొక్కల పొడిని నీళ్లలో కలిపి పేస్టులా చేసి చర్మానికి, జుట్టుకి రాసుకుంటే కూడా మంచి



ఫలితాలు ఉంటాయి. అసలు దానిమ్మ తొక్కలతో ఎటువంటి ఆరోగ్యప్రయె ాజనాలు కలుగుతాయి అనేది ప్రస్తుతం చూద్దాం. దానిమ్మ తొక్కలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు దానిమ్మ తొక్కలతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కల లోని ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. దానిమ్మ తొక్కలు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, శరీరంలోని కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి బాగా పనిచేస్తాయి. దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడానికి కూడా దోహదం చేస్తాయి. దానిమ్మ తొక్కలతో అందం, ఆరోగ్యం దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. దంత సమస్యలను నివారిస్తాయి. దానిమ్మ తొక్కలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో బాగా పనిచేస్తాయి. చుండ్రు నివారించడానికి, జుట్టు రాలకుండా ఉండడానికి పేస్టులా చేసుకుని తలకు పెట్టుకుంటే మంచిది.




# ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్




ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.



# ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా

## బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య






రాజమౌళి సృష్టించిన కళాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు.ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. 'రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. కొందరేమో 5 గంటలు అంటూ పోస్టులు పెడుతున్నారు. అన్ని గంటలు ప్రేక్షకులు సీట్లలో కూర్చుంటారా లేదా అన్నది సందేహమే. కానీ రాజమౌళి ఏం చేసినా ఆలోచించే చేస్తారనే నమ్మకం నాకుంది. రన్ టైమ్ గురించి నాకు ఎలాంటి క్లారిటీ లేదు. దాని గురించి రాజమౌళికే తెలియాలి. ఆయన నాకేం చెప్పలేదు. రన్ -టైమ్ విషయంలో ఎలాంటి టె-న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి-ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# తల్లిదండ్రులైన కియారా, సిద్దార్థ దంపతులు



బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు-వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది. షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు- కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

# ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు




వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు-తెలుస్తోంది.

# వార్-2పై పెరుగుతున్న అంచనాలు

## డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ




ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**